# డీఎస్సీ - 2004

## స్కూల్ అసిస్టెంట్స్ - సోషల్ స్టడీస్

## ప్రీవియస్ పేపర్

### జనరల్ నాలెడ్జ్ & కరెంట్ అఫైర్స్

**1.** 200 సంవత్సరాల క్రితం స్వాతంత్ర్యాన్ని సాధించిన 'హైతీ' ద్వీపం అధ్యక్షుడు

1) బెర్నాడెల్ రోమెల్ 2) జీన్ బెర్ట్రాండ్ అరిస్టైడ్ 3) రోసాల్వో బాబో 4) జీన్డ్ క్లాడ్

**2.** 2003లో పార్లమెంటు ఆమోదించిన ద్వంద్వ జాతీయత బిల్లు ప్రకారం ఎన్ని దేశాల్లో నివసిస్తున్న భారతీయులకు మాత్రమే ద్వంద్వ జాతీయత ఇస్తారు?

1) 16 2) 18 3) 14 4) అన్ని దేశాలు

**3.** "ఇగ్నైటెడ్ మైండ్స్" (Ignited Minds) పుస్తక రచయిత

1) సునీల్ గవాస్కర్ 2) అటల్ బిహారీ వాజ్‌పాయి 3) ఎ.పి.జె. అబ్దుల్ కలాం 4) ప్రణయ్ రాయ్

**4.** జనవరి 1, 2004న భారత్ - పాకిస్థాన్ ఎయిర్ లింక్స్ పునఃప్రారంభమైన తర్వాత భారత్‌కు పాకిస్థాన్‌లోని ఏ విమానాశ్రయం నుంచి మొదటి విమానం బయలుదేరింది?

1) ఇస్లామాబాద్ 2) కరాచీ 3) లాహోర్ 4) రావల్పిండి

**5.** 1990లో అస్సాం ఉల్ఫా ఉగ్రవాదులను అణచివేయడానికి చేపట్టిన 'ఆపరేషన్ బజరంగ్' అనుకున్న ఫలితాలను ఇవ్వకపోవడంతో చేపట్టిన రెండో ఆరేషన్

1) ఆపరేషన్ రీనో 2) ఆపరేషన్ సైనో 3) ఆపరేషన్ పవన్ 4) ఆపరేషన్ శక్తి

**6.** మగవారి పెళ్లి వయసు 18 నుంచి 21 సంవత్సరాలకు పెంచిన యాక్ట్

1) ది చైల్డ్ మ్యారేజ్ రిస్ట్రెయిన్డ్ అమెండ్‌మెంట్ యాక్ట్ 1975

2) ది చైల్డ్ మ్యారేజ్ రిస్ట్రెయిన్డ్ అమెండ్‌మెంట్ యాక్ట్ 1977

3) ది చైల్డ్ మ్యారేజ్ రిస్ట్రెయిన్డ్ అమెండ్‌మెంట్ యాక్ట్ 1976

4) ది చైల్డ్ మ్యారేజ్ రిస్ట్రెయిన్డ్ అమెండ్‌మెంట్ యాక్ట్ 1979

**7.** తన పరిధిలోకి రాని అంశంపై విచారణ జరిపినందుకుగాను.. ట్రైబ్యునల్‌కు ఉన్నత న్యాయస్థానం జారీ చేసే ఉత్తర్వు

1) మాండమస్ 2) కోవారెంటో 3) సెర్షియోరరి 4) ప్రొహిబిషన్

**8.** 2003 ఫార్ములా 1 కారు రేసింగులో 'కన్‌స్ట్రక్టర్స్ ఛాంపియన్‌షిప్'లో రెండో స్థానంలో నిలిచినవారు

1) రీనాల్డ్ 2) మెక్‌లారెన్స్ మెర్సిడీస్

3) ఫెరారీ 4) విలియమ్స్ బి.యమ్.డబ్ల్యు.

**9.** సౌర కుటుంబంలోని అతి పెద్ద ఉపగ్రహం

1) ఏరియల్ 2) గానీమీడ్ 3) టైటాన్ 4) కాలిస్టో

**10.** బహు జన్యువిధానం ద్వారా వ్యాధులను అర్థం చేసుకోవడానికి మొదటి క్రమబద్ధమైన విధానం ఏ ప్రాజెక్టుతో మొదలైంది?

1) హాప్‌టైప్ 2) హాప్‌జీన్ 3) హాప్‌మ్యాప్ 4) హాప్‌లోమ్యాప్

**11.** 1972లో భారత్ - పాకిస్థాన్ మధ్య జరిగిన సిమ్లా ఒప్పందంపై సంతకాలు చేసినవారు

1) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ భుట్టో 2) ఇందిరాగాంధీ, అయూబ్‌ఖాన్

3) ఇందిరాగాంధీ, జియా-ఉల్-హక్ 4) ఇందిరాగాంధీ, అర్షద్ ఖాన్

**12.** జెట్ ఇంజిన్లలో వాడే ఇంధనం

1) డీజిల్ 2) కిరోసిన్ 3) పెట్రోల్ 4) పెట్రోసాల్

**13.** గాజు నుంచి అతి నెమ్మదిగా ప్రయాణించే రంగు

1) నీలం 2) ఎరుపు 3) ఊదా 4) పసుపు

**14.** సింహాన్ని మన జాతీయ జంతువుగా ఏ సంవత్సరం వరకు గుర్తించారు?

1) 1971 2) 1973 3) 1970 4) 1972

**15.** కింది జీవులు భూమిపై ఆవిర్భవించిన సరైన వరుస క్రమం

1) డైనోసార్, జెల్లీ ఫిష్, కప్ప, ఏనుగు 2) జెల్లీ ఫిష్, ఏనుగు, డైనోసార్, కప్ప

3) జెల్లీ ఫిష్, కప్ప, డైనోసార్, ఏనుగు 4) జెల్లీ ఫిష్, డైనోసార్, కప్ప, ఏనుగు

**16.** కేంద్ర క్యాబినెట్ సెప్టెంబరు 11, 2003న ఏ రెండు విమానాశ్రయాలను ప్రైవేటీకరించడానికి నిర్ణయించింది?

1) చెన్నై, ముంబయి 2) ముంబయి, చెన్నై 3) ముంబయి, కోల్‌కతా 4) ఢిల్లీ, ముంబయి

**17.** ఫిబ్రవరి 4, 2003న యూరప్‌కు చెందిన ఏ దేశాన్ని సెర్బియా, మాంటెనిగ్రో అనే యూనియన్‌గా పునఃస్థాపిస్తూ ఆ దేశ పార్లమెంటు ఆమోదించింది?

1) యుగోస్లావియా 2) జెకొస్లోవేకియా 3) బల్గేరియా 4) అల్బేనియా

**18.** ఐక్యరాజ్యసమితి మానవహక్కుల ఛైర్మన్‌గా ఎన్నికైన దేశం

1) భూటాన్ 2) ఖతార్ 3) లిబియా 4) నేపాల్

**19.** జులై 30, 2003న ఇరాక్ తాత్కాలిక ప్రభుత్వం ద్వారా ఎన్నికైన జాయింట్ ప్రెసిడెన్సీ నుంచి మొదటి అధ్యక్షులుగా నియమితులైనవారు

1) ఇబ్రహీం అల్ జాఫర్ 2) అహ్మద్ చలాబీ 3) ఇయాద్ అల్లావీ 4) అబ్దుల్ జాఫర్ చలాబీ

**20.** 2003లో జరిగిన సాకర్ కాన్ఫడరేషన్ కప్ సెమీ ఫైనల్స్‌లో మైదానంలోనే మృతి చెందిన 'మార్క్ వివియన్ ఫో' ఏ దేశస్థుడు?

1) కామెరూన్ 2) కొలంబియా 3) కాంగో 4) కెన్యా

**21.** 2003, అక్టోబరులో APEC (ఏషియా పసిఫిక్ ఎకనమిక్ కో ఆపరేషన్) శిఖరాగ్ర సమావేశాలు జరిగిన ప్రదేశం

1) జకార్తా 2) కౌలాలంపూర్ 3) బ్యాంకాక్ 4) టోక్యో

**22.** జనవరి 2, 1760లో జరిగిన వాండివాష్ యుద్ధంలో ఓడిపోయిన దేశం

1) బ్రిటన్ 2) ఫ్రాన్స్ 3) హాలండ్ 4) పోర్చుగల్

**23.** తెలుగులో మొదటి కవయిత్రి ఎవరు?

1) తిమ్మక్క 2) మొల్ల 3) రంగాజమ్మ 4) ముద్దుపళని

**24.** 'హుమాయూన్' అంటే

1) అదృష్టం 2) యోధుడు 3) కోరిక 4) విజేయుడు

**25.** భారదేశంలో పోలీస్ ఫోర్స్‌ను ప్రారంభించినవారు

1) వారన్ హేస్టింగ్స్ 2) కారన్ వాలీస్ 3) లార్డ్ డల్హౌసీ 4) విలియం బెంటింక్

**26.** 'ఆంధ్ర భీష్మ'గా పిలిచే హిందూ పత్రికా స్థాపకులలో ఒకరు

1) న్యాపతి సుబ్బారావు 2) గాజుల లక్ష్మీనరసు చెట్టి

3) వావిళ్ల వేంకటేశ్వర శాస్త్రి 4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

**27.** సుదర్శన తటాకాన్ని నిర్మించిన చంద్రగుప్తుడి రాజ ప్రతినిధి

1) పుష్యగుప్త 2) ఆర్యగుప్త 3) చాణక్య 4) సుదర్శన

**28.** 'థర్మోస్ఫియర్' అనేది ఏ వాతావరణ పొర నుంచి 85 – 400 కి.మీ. మధ్య ఉంటుంది?
1) మీసోస్ఫియర్ 2) ఐనోస్ఫియర్ 3) ఎక్సోస్ఫియర్ 4) స్ట్రాటోస్ఫియర్

**29.** ఒకే మొత్తం సూర్యరశ్మిని సూచించే సమమాన రేఖలు
1) ఐసోబార్స్ 2) ఐసోహెల్స్ 3) ఐసోహైట్స్ 4) ఐసోనిఫ్

**30.** అర్థశాస్త్రంలో బదిలీ చెల్లింపులంటే
1) చెల్లింపులు లేకుండా ప్రతిఫలాన్ని పొందడం
2) కల్పిత చెల్లింపుల ద్వారా సంపదను విదేశాలకు బదలాయించడం
3) ఉద్యోగస్తులకు చెల్లింపులు బదలాయించడం
4) ఒక రంగం నుంచి మరో రంగానికి ధనాన్ని బదలాయించడం

**31.** 45వ వార్షిక గ్రామీ అవార్డుల్లో పాప్ గాయని నోరా జోన్స్ ఏ ఆల్బమ్‌కు గాను అయిదు అవార్డులను గెలుచుకుంది?
1) మర్డర్ 2) కమ్ అవే విత్ మి 3) లవ్ యాక్చువల్లీ 4) లివ్ ఇన్ న్యూ ఆర్లియన్స్

**32.** నవంబర్ 23, 2003న భారతదేశం అంటార్కిటికా వద్ద ఏ విషయానికి సంబంధించి పరిశోధనలు జరిపింది?
1) మంచు తుపానులు 2) చంద్ర గ్రహణం 3) సూర్య గ్రహణం 4) ఓజోన్ పొర

**33.** 2004 సంవత్సరం టెరైన్ మ్యాపింగ్ లక్ష్యంతో PSLV నుంచి ప్రయోగించనున్న భారతదేశ ఉపగ్రహం
1) రిశాట్ 2) కార్టోశాట్ 3) టెర్‌శాట్ 4) టిశాట్

**34.** కామన్‌వెల్త్ నుంచి 2003 సంవత్సరంలో వైదొలిగిన దేశం
1) సుడాన్ 2) లిబియా 3) పాకిస్థాన్ 4) జింబాబ్వే

**35.** 'ఆర్మీ దినోత్సవం'
1) జనవరి 15 2) జనవరి 12 3) జనవరి 10 4) జనవరి 30

**36.** క్యాట్ (CAT) – 2003 పరీక్ష పేపరు లీకేజీని దర్యాప్తు జరపడానికి నియమితులైనవారు
1) పి.యమ్.సంఘ్వి 2) ఎల్.యమ్.సింఘ్వి 3) వి.కె.షుంగ్లు 4) వి.ఎన్.కౌల్

**37.** హెచ్.టి.టి.పి. (http) ను విస్తరించండి.
1) హైపర్ టెక్స్ట్ ట్రాన్స్‌మిట్ ప్రోటోకాల్ 2) హైపర్ టెక్స్ట్ ట్రాన్స్‌ఫర్ ప్రోటోకాల్
3) హైపర్ ట్రాన్స్‌ఫర్ ట్రాన్స్‌మిట్ ప్రోటోకాల్ 4) హైపర్ ట్రాన్స్‌ఫర్ టెక్స్ట్ ప్రోటోకాల్

**38.** భారతదేశంలో ఎన్నికల్లో ఓడిపోయిన మొదటి ప్రధాని
1) ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్ 3) చరణ్‌సింగ్ 4) చంద్రశేఖర్

**39.** 1991 – 2001 దశాబ్ద కాలంలో జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా ఉన్న రాష్ట్రం
1) నాగాలాండ్ 2) ఉత్తరప్రదేశ్ 3) అస్సాం 4) బీహార్

**40.** అతి చిన్న తేలికైన ఒకే ఇంజిన్, ఒకే సీటుతో వివిధ పాత్రలు నిర్వహించగల 45వ తరం యుద్ధ విమానం
1) లక్ష్య 2) తేజస్ 3) చీతా 4) జాగ్వర్

**(41 – 80) : ఎడ్యుకేషనల్ సైకాలజీ ప్రశ్నలు**

## కంటెంట్

**81.** లోక్‌సభకు, రాష్ట్రాల విధాన సభలకు వయోజన ఓటింగ్ హక్కు ప్రాతిపదికపై ప్రతినిధుల ఎన్నిక జరగాలని చెప్పిన మన రాజ్యాంగ అధికరణం
1) 326 అధికరణం 2) 327 అధికరణం 3) 328 అధికరణం 4) 329 అధికరణం

**82.** వేసవి కాలంలో $0°$ అక్షాంశాన పగటి ప్రమాణం 12 గంటలు ఉంటే $67° 21'$ అక్షాంశాన పగటి ప్రమాణం ఎంత?

1) 24 గంటలు 2) నెల 3) 2 నెలలు 4) 4 నెలలు

**83.** 'గరీబీ హఠావో' అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ప్రాధాన్యం ఇచ్చిన పంచవర్ష ప్రణాళిక ................

1) ఏడో పంచవర్ష ప్రణాళిక 2) ఆరో పంచవర్ష ప్రణాళిక

3) నాలుగో పంచవర్ష ప్రణాళిక 4) అయిదో పంచవర్ష ప్రణాళిక

**84.** భారత దేశంలో రాగితో చేసిన అతి పెద్ద నటరాజ విగ్రహం ఎక్కడ ఉంది?

1) చోళపురం 2) మహాబలిపురం 3) తంజావూరు 4) చిదంబరం

**85.** 'భూమి పుత్రుల' ఆసక్తులను రక్షించాలనే భావనను సూచించేది ................

1) మత తత్వం 2) ప్రాంతీయ తత్వం 3) కుల తత్వం 4) ఏకత్వం

**86.** నల్ల ఎనామిల్ తయారీలో దేన్ని వాడతారు?

1) మాంగనీస్ 2) అల్యూమినియం 3) గ్రాఫైట్ 4) జింక్

**87.** వ్యవసాయ పెరుగుదల రేటును నిర్ధారించడంలో కీలకం కాని అంశం ................

1) భూమి యాజమాన్య నియతి 2) భూమిస్త సంబంధాలు

3) నిర్మాణ సంబంధాలు 4) భూ సంస్కరణలు

**88.** అలీనోద్యమ రూపకర్తలు

1) మార్షల్ టిటో, ప్రిన్స్ నోర్డం సింహనోక్, లాల్‌బహదూర్ శాస్త్రి

2) మార్షల్ టిటో, సిరిమావో బండారు నాయకే, భుట్టో

3) చౌ-ఇన్‌లాయ్, జవహర్‌లాల్ నెహ్రూ, మహతీర్ మహ్మద్

4) మార్షల్ టిటో, కమాలుద్దీన్ నాసర్, జవహర్‌లాల్ నెహ్రూ

**89.** ఏ సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్‌లను రాష్ట్రపతి నామినేట్ చేయవచ్చు?

1) విధాన పరిషత్ 2) రాజ్యసభ 3) లోక్‌సభ 4) విధాన సభ

**90.** పారిశ్రామిక విప్లవంతోపాటు పురోగమనాన్ని కొనసాగించిన విధానం ................

1) సామ్యవాద విధానం 2) పెట్టుబడిదారీ విధానం 3) సామ్రాజ్య వాదం 4) ఉదారతా వాదం

**91.** ఉత్పత్తి కారకం కానిది

1) సాంకేతిక పరిజ్ఞానం 2) శ్రమ 3) వ్యవస్థాపనం 4) యాజమాన్యం

**92.** భారతదేశాన్ని వదిలిన చివరి యూరోపియన్లు ................

1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు 3) పోర్చుగీసువారు 4) డచ్‌వారు

**93.** సముద్రం నుంచి తీరం వైపునకూ, తీరం నుంచి సముద్రం వైపునకూ వీచే పవనాలు ................

1) ధ్రువ తూర్పు పవనాలు 2) స్థిర పవనాలు

3) స్థానిక పవనాలు 4) కాలాన్ని బట్టి వీచే పవనాలు

**94.** రాజ్యాంగ పరిషత్ భారత పార్లమెంటుగా మారిన రోజు

1) 14 – 15 ఆగస్టు 1947 అర్ధరాత్రి 2) 25 – 26 జనవరి 1950 అర్ధరాత్రి

3) 9 – 10 డిసెంబరు 1946 అర్ధరాత్రి 4) 25 – 26 నవంబరు 1949 అర్ధరాత్రి

**95.** ఖరీఫ్, రబీ పంట తర్వాత పండించే మూడో పంట ................

1) ఖదర్ 2) జయాద్ 3) మౌసమ్ 4) చిరాగ్

**96.** ప్రపంచంలో సమతౌల్య సిద్ధాంతాలు ఉన్న రాజ్యాంగం అని పేరొందిన రాజ్యాంగం-

1) బ్రిటిష్ రాజ్యాంగం 2) అమెరికన్ రాజ్యాంగం 3) ఫ్రెంచ్ రాజ్యాంగం 4) భారత రాజ్యాంగం

**97.** 2002 సంవత్సరంలో ఒక దేశంలో 200 క్వింటాళ్ల గోధుమ ధాన్యం, 100 టన్నుల పత్తి ఉత్పత్తి అయ్యింది. ఆ ఏడాదిలో గోధుమల ధర క్వింటాలుకు రూ. 400, పత్తి ధర టన్నుకు రూ. 800 అనుకుంటే అప్పుడు ఆ దేశం నామమాత్రపు స్థూల జాతీయోత్పత్తి ఎంత?

1) 16,000 2) 1,60,000 3) 16,00,000 4) 1,06,000

**98.** ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ నిందితులను శిక్షించడానికి ఉన్న అధికార పరిధి

1) ఒక నెల వరకు కఠిన శిక్ష, 50 రూపాయల వరకు జరిమానా

2) ఆరు నెలల వరకు కఠిన శిక్ష, 500 రూపాయల వరకు జరిమానా

3) ఒక ఏడాది వరకు కఠిన శిక్ష, 1000 రూపాయల వరకు జరిమానా

4) రెండేళ్ల వరకు కఠిన శిక్ష, 2000 రూపాయల వరకు జరిమానా

**99.** 'గ్రీకో – బౌద్ధమత కళ' అని ఈ కళకు మారుపేరు ................

1) గాంధార కళ 2) మధుర కళ 3) గుప్త అరబిక్ కళ 4) అమరావతి కళ

**100.** 1876లో భారతదేశంలో సైన్స్ అభివృద్ధికి, 'ఇండియన్ అసోసియేషన్' అనే సంస్థను ఏర్పాటు చేసినదెవరు?

1) జె.సి. బోస్ 2) మహేందర్ లాల్ సర్కార్

3) సత్యేన్ బోస్ 4) డి.ఎన్. వాడియా

**101.** 1976కు ముందు భారతదేశ రాజ్యాంగ ప్రవేశికలో ఏ విధంగా ఉంది?

1) భారతదేశం ఒక ప్రజాస్వామ్య గణతంత్ర్య రాజ్యం

2) భారతదేశం ఒక సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం

3) భారతదేశం ఒక సర్వసత్తాక, ప్రజాస్వామ్య, సామ్యవాద, లౌకిక గణతంత్ర రాజ్యం

4) భారతదేశం ఒక ప్రజాస్వామ్య, లౌకిక, గణతంత్ర రాజ్యం

**102.** 2000 – 2001 సంవత్సరంలో దేశం మొత్తం మీద నీటి పారుదల వసతుల కింద ఉన్న భూమిలో బావుల ద్వారా నీటిపారుదల జరిగిన శాతం

1) 16 శాతం 2) 24 శాతం 3) 36 శాతం 4) 44 శాతం

**103.** వాతావరణ సాంద్రత, పీడనం, ఉష్ణోగ్రత ................

1) సమానంగా ఉంటాయి 2) అనులోమానుపాతంలో ఉంటాయి

3) విలోమానుపాతంలో ఉంటాయి 4) వేర్వేరుగా మారుతూ ఉంటాయి

**104.** రాజాభరణాల రద్దు ఏ ప్రభుత్వ కాలంలో జరిగింది?

1) ఇందిరా గాంధీ ప్రభుత్వం 2) జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం

3) మొరార్జీ దేశాయ్ ప్రభుత్వం 4) రాజీవ్ గాంధీ ప్రభుత్వం

**105.** కొప్పెన్, థార్న్‌థ్వైట్ శాస్త్రజ్ఞుల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో అధిక భాగం ఏ శీతోష్ణస్థితి ప్రాంతానికి చెందింది

1) ఆర్ద్ర ప్రాంతం 2) ఉపశుష్క ప్రాంతం 3) శుష్క ప్రాంతం 4) తేమ ఆర్ద్ర ప్రాంతం

**106.** బెర్లిన్ మహాసభలో కుదిరిన 1878 సంధి ప్రకారం బోస్నియా, హెర్జిగోవినాలను ఆక్రమించుకున్న దేశం ................

1) అల్బేనియా 2) బల్గేరియా 3) ఆస్ట్రియా 4) సెర్బియా

**107.** భూ ప్రావారం మందం ................

1) 840 కి.మీ. 2) 1840 కి.మీ. 3) 2840 కి.మీ. 4) 3840 కి.మీ.

www.eenadupratibha.net

**108.** కొనుగోలుదారులు, అమ్మకందారులకు మధ్య శక్తిమంతమైన అనుసంధానకర్త ................

1) మార్కెట్ల వ్యవస్థ 2) వినియోగదారుడు 3) వ్యవస్థాపకుడు 4) సమాచార వ్యవస్థ

**109.** మనదేశంలో మొదటిసారిగా స్థానిక సంస్థలకు ఎన్నికలనే భావన ఏర్పడిన సంవత్సరం ................

1) 1952 2) 1956 3) 1884 4) 1958

**110.** భారతదేశంలోని కింది అడవులు ఆర్థికంగా చాలా ముఖ్యమైనవి ................

1) ఉష్ణమండల తేమతో కూడిన సతతహరిత అడవులు 2) ఉష్ణమండల శుష్క ఆకురాల్చు అడవులు

3) మడ అడవులు 4) ఉష్ణమండల తేమతో కూడిన ఆకురాల్చు అడవులు

**111.** దేశ రక్షణ కోసం చేసే ఖర్చు ................

1) మూలధన వ్యయం 2) రాబడి వ్యయం 3) అభివృద్ధి వ్యయం 4) అభివృద్ధేతర వ్యయం

**112.** నూతన అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థను స్థాపించడానికి పిలుపునిచ్చిన అలీన దేశాల సమావేశం ................

1) బెల్‌గ్రేడ్ సమావేశం 2) లుసాకా సమావేశం 3) కైరో సమావేశం 4) అల్జీర్స్ సమావేశం

**113.** 'సమాంగ్' అను ఆదిమవాసులు ఏ ప్రాంతానికి చెందినవారు?

1) మలేషియా అరణ్యాలు 2) కాంగోనదీ హరివాణం 3) బోర్నియా ద్వీపం 4) సమత్రా ద్వీపం

**114.** సాగునీటి కాలువల తవ్వకం ఎక్కువగా చేపట్టిన గవర్నర్ జనరల్................

1) లార్డ్ రిప్పన్ 2) లార్డ్ కర్జన్ 3) లార్డ్ మౌంట్ బాటన్ 4) విలియం బెంటింక్

**115.** కృష్ణానది ఆంధ్రప్రదేశ్‌లో ఏ ప్రాంతం వద్ద ప్రవేశిస్తుంది?

1) పులిగడ్డ 2) హంసల దీవి 3) తంగడి 4) సంగం

**116.** 'ప్రజా భద్రత' అనేది ఏ జాబితాలోని అంశం?

1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా 3) ఉమ్మడి జాబితా 4) స్థానిక జాబితా

**117.** మావో - ట్సే - టుంగ్ ప్రచురించిన వ్యాసం ................

1) ఎ స్టడీ ఆఫ్ రెలిజియస్ కల్చర్ 2) ఎ స్టడీ ఆఫ్ ఏన్షియంట్ చైనీస్ కల్చర్

3) ఎ స్టడీ ఆఫ్ మాడరన్ చైనీస్ కల్చర్ 4) ఎ స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్

**118.** మాజిలాన్ ఏ దేశ యాత్రికుడు?

1) స్పెయిన్ 2) ఇటలీ 3) పోర్చుగల్ 4) ఫ్రాన్స్

**119.** అండమాన్, నికోబార్ దీవుల్లో జనజీవనం లేని దీవుల సంఖ్య ................

1) 136 దీవులు 2) 236 దీవులు 3) 536 దీవులు 4) 563 దీవులు

**120.** లిమిటెడ్ కంపెనీ అంటే ................

1) ఈ కంపెనీలో వాటాదారుల సంఖ్య తక్కువ 2) ఈ కంపెనీలో యజమానుల సంఖ్య తక్కువ

3) యజమాని బాధ్యత పెట్టిన పెట్టుబడి మేరకే పరిమితం 4) వాటాదారు బాధ్యత పెట్టిన పెట్టుబడి మేరకే పరిమితం

**121.** మధ్యధరా ప్రకృతి సిద్ధమండల విస్తరణ

1) $5^\circ - 20^\circ$ ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య 2) $10^\circ - 30^\circ$ ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య

3) $30^\circ - 40^\circ$ ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య 4) $40^\circ - 50^\circ$ ఉత్తర, దక్షిణ అక్షాంశాల మధ్య

**122.** రాజస్థాన్‌లో బ్రిటిష్ వ్యతిరేక తిరుగుబాటు జరిపినవారు ................

1) భిల్లులు 2) మేర్‌లు 3) కోలులు 4) సంతాలులు

**123.** 'పేపర్ కరెన్సీ' చెలామణిలోనికి తెచ్చిన చైనా రాజవంశం ................

1) టాంగ్ వంశం 2) మింగ్ వంశం 3) షుంగ్ వంశం 4) మంచూ రాజులు

**124.** శ్రామిక వర్గం వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక, సేవా రంగాలకు పరిమితంగా వ్యాపించడానికి కారణం ................

1) పురుషాధిక్యత 2) నగరీకరణ 3) నిరక్షరాస్యత 4) వలస వ్యవస్థ

**125.** 'స్వాపో' అంటే ఏమిటి?

1) సౌత్‌వెస్ట్ ఆఫ్రికన్ పీపుల్స్ ఆర్గనైజేషన్ 2) సౌత్‌వెస్ట్ ఆఫ్రికన్ పొలిటికల్ ఆర్గనైజేషన్

3) సౌత్‌వెస్ట్ ఆసియా పీపుల్స్ ఆర్గనైజేషన్ 4) సౌత్‌వెస్ట్ అమెరికన్ పొలిటికల్ ఆర్గనైజేషన్

**126.** భారతదేశంలో థార్ ఎడారి ఏ రెండు రాష్ట్రాల్లో వ్యాపించి ఉంది?

1) హర్యానా, ఢిల్లీ 2) రాజస్థాన్, గుజరాత్ 3) రాజస్థాన్, హర్యానా 4) పంజాబ్, హర్యానా

**127.** స్వేచ్ఛాయుత మార్కెటు అంటే ................

1) ఆర్థిక కార్యకలాపాలను ప్రణాళికాబద్ధం చేయడం 2) ప్రభుత్వ ప్రమేయంతో నడిచే మార్కెట్ వ్యవస్థ

3) ప్రైవేటు వ్యక్తుల ప్రమేయంతో నడిచే మార్కెట్ వ్యవస్థ 4) స్వేచ్ఛా, సమానత్వం ఉన్న మార్కెట్ వ్యవస్థ

**128.** విశాలమైన వ్యవసాయ భూమికి నీటిని సమకూర్చగలిగేవి ................

1) మామూలు బావులు 2) చెరువులు 3) గొట్టపు బావులు 4) కాలువలు

**129.** కఠిన శ్రమకు లోనైన పనుల్లో పిల్లలను వియోగించరాదనే చట్టం ................

1) 1948 కర్మాగారాల చట్టం 2) 1933 బాలల చట్టం

3) 1974 జాతీయ బాలల విధానం 4) 1938 బాలల ఉద్యోగ కల్పన చట్టం

**130.** క్రోమాగ్నన్‌లే

1) హోమో ఎరక్టస్ 2) హోమో సెపియన్స్ 3) ఆస్ట్రోలోపిథికస్ 4) రామాపిథికస్

**131.** మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి C + I + G + (X – M) + (R – P) లో R అంటే

1) విదేశాల నుంచి వచ్చే దిగుమతులు 2) విదేశాలకు చేసే ఎగుమతులు

3) విదేశాల నుంచి వచ్చే ఆదాయాలు 4) విదేశాలకు చేసే చెల్లింపులు

**132.** 'ఒక సిద్ధాంతాన్ని సమర్థిస్తూ, రాజ్యాంగబద్ధమైన పద్ధతుల ద్వారా ప్రభుత్వాధికారాన్ని పొందడానికి కృషి చేసే వ్యవస్థీకృతమైన పౌరుల సంఘమే' ................

1) ఉద్యోగుల సంఘం 2) ట్రేడ్ యూనియన్ 3) రాజకీయ పార్టీ 4) స్వచ్ఛంద సంఘం

**133.** నానాజాతి సమితి ఏ వివాదాన్ని పరిష్కరించడంలో వైఫల్యం చెందింది?

1) ఉత్తర సైలేసియా వివాదం 2) ఆంగ్లో – టర్కిష్ వివాదం

3) స్వీడన్ – ఫిన్లాండ్ వివాదం 4) మంచూరియాపై జపాన్ దండయాత్ర

**134.** ఎకనామిక్ సర్వే 2001 – 02 ప్రకారం భారతదేశంలో పురుషుల ఆయుర్దాయం స్త్రీల ఆయుర్దాయంతో పోల్చినప్పుడు

1) తక్కువ 2) ఎక్కువ

3) సమానం 4) మొదట పెరిగి తర్వాత తగ్గింది

**135.** కార్యనిర్వాహక శాఖ, శాసన శాఖల మధ్య సమతౌల్యాన్ని కాపాడటం అనేది సుప్రీంకోర్టు అధికారాల్లో ఏ రకానికి చెందింది?

1) న్యాయ సమీక్ష 2) పునర్విచారణ 3) ప్రాథమిక విచారణ 4) సలహా అధికారం

**136.** ఫ్రాన్స్ జాతీయ దినోత్సవం ................

1) జూన్ 14 2) జులై 14 3) జూన్ 15 4) జులై 15

**137.** 'రిసోర్జిమెంట్' అనేది ఒక

1) మత గ్రంథం 2) నవల 3) మ్యాగజైన్ 4) వార్తాపత్రిక

**138.** భారతదేశంలోని ద్రవ్యోల్బణ ధోరణులు ................

1) ఏకీకృతమైనవి 2) కేంద్రీకృతమైనవి 3) మిశ్రమమైనవి 4) ఉపాంతాలైనవి

**139.** 'ఉత్తమ జీవనాన్ని సమకూర్చడానికి రాజ్యం కొనసాగుతుంది' అని పేర్కొన్నవారు ................

1) సోక్రటీస్ 2) రూసో 3) ప్లాటో 4) అరిస్టాటిల్

**140.** ద్రవీభవనం జరిగి సంభవించే వర్షపాతం ................

1) పర్వతీయ వర్షపాతం 2) సంవాహన వర్షపాతం 3) చక్రవాత వర్షపాతం 4) నిమ్నోన్నత వర్షపాతం

**141.** కామన్వెల్త్‌లో భారతదేశ సభ్యత్వం ................

1) నిర్బంధం 2) ఐచ్ఛికం 3) నిబంధనలకు లోబడి 4) బలవంతం

**142.** స్వదేశ రాజుల విదేశీ వ్యాపారాన్ని నిషేధించిన వైస్రాయి ................

1) లార్డ్ కర్జన్ 2) లార్డ్ డల్హౌసీ 3) లార్డ్ రిప్పన్ 4) లార్డ్ మౌంట్‌బాటన్

**143.** 1993లో భారత్, చైనా ఏ ఒప్పందంపై సంతకాలు చేశాయి?

1) ఇరుదేశాలు వ్యాపార సంబంధాలు పెంచుకోవడం 2) ద్వైపాక్షికంగా ఇరుదేశాలు సమస్యలను పరిష్కరించుకోవడం

3) ఆర్థిక వనరులను ఇరుదేశాలు ఇచ్చిపుచ్చుకోవడం 4) వాస్తవాధీన రేఖను తాత్కాలిక సరిహద్దురేఖగా గుర్తించడం

**144.** 'మకాలు' అనేది ................

1) ఒక పర్వత శ్రేణి 2) ఒక ఎత్తయిన శిఖరం 3) విడిపోయిన సముద్రభాగం 4) ఒక పరిశోధనా కేంద్రం

**145.** మానవ అభివృద్ధి, జీవనానికి తప్పక ఉండాల్సినవి ................

1) ప్రాథమిక హక్కులు 2) ప్రాథమిక విధులు 3) ప్రాథమిక బాధ్యతలు 4) ప్రాథమిక సౌకర్యాలు

**146.** రెవెన్యూ, మూలధన పద్దుల్లో మొత్తం వ్యయం, మొత్తం ఆదాయాల భేదమే ................

1) రెవెన్యూ లోటు 2) కోశ లోటు 3) ప్రాథమిక లోటు 4) బడ్జెట్ లోటు

**147.** 1919లో మాస్కోలో నిర్వహించిన తృతీయ ఇంటర్నేషనల్ ................

1) అంతర్జాతీయ సామ్యవాద నిర్వహణకు తోడ్పడింది.

2) అంతర్జాతీయ సామ్యవాద సంఘాన్ని పునరుద్ధరించడానికి తోడ్పడింది.

3) మార్క్స్ సామ్యవాదాన్ని ప్రపంచమంతా ప్రచారం చేయడానికి ప్రతిన తీసుకుంది.

4) ప్యారిస్‌లో 1871 కమ్యూనిస్ట్

**148.** పేదరిక నిర్మూలనకు ఉపయోగపడే పథకం ................

1) DPAP (కరవుకు గురయ్యే ప్రాంతాల ప్రణాళిక) 2) SFDA (చిన్నరైతుల అభివృద్ధి ప్రణాళిక)

3) SGSY (స్వర్ణజయంతి గ్రామ సమృద్ధి యోజన) 4) DPEP (జిల్లా ప్రాథమిక విద్యాభివృద్ధి పథకం)

**149**. దక్షిణ అట్లాంటిక్ ప్రాంతాల్లో ఏ గుళికలు ఉన్నట్లు కనుక్కున్నారు?

1) క్రోమియం 2) గెలీనా 3) మాలిబ్డినం 4) ఫెర్రోమాంగనీస్

**150.** అతి క్షారత్వం ఉండే మృత్తికలు ................

1) పర్వత మృత్తికలు 2) లాటరైట్ మృత్తికలు 3) ఎడారి ఇసుక మృత్తికలు 4) ఒండ్రు మృత్తికలు

**151.** 'దివానీ' అధికారం అంటే ఏమిటి?

1) ప్రజల నుంచి పన్నులు వసూలు చేయడం 2) లంచాలను అరికట్టడం

3) భూమిశిస్తు వసూలు చేయడం 4) ప్రభుత్వోద్యోగాలను కల్పించడం

**152.** ఏ రాజు కాలంనాటి కట్టడాలు వాస్తు శాస్త్ర ప్రామాణికంగా ఉన్నాయి?

1) బాబరు 2) అక్బరు 3) జహంగీరు 4) షాజహాన్

**153.** అంతిమ ఉత్పత్తులంటే ...............

1) పరోక్ష వినియోగానికి తోడ్పడే ఉత్పత్తులు 2) ప్రత్యక్ష వినియోగానికి తోడ్పడే ఉత్పత్తులు

3) కోరికల వినియోగానికి తోడ్పడే ఉత్పత్తులు 4) ప్రత్యామ్నాయ వస్తు వినియోగానికి తోడ్పడే ఉత్పత్తులు

**154.** ఫ్రాంక్‌ఫర్ట్ సంధి ఒప్పందం ప్రకారం జర్మనీకి లభించిన ప్రాంతాలు ...............

1) స్లెక్‌షవిగ్, హోల్‌స్టీన్ 2) బవేరియా, బాడెన్

3) ఆల్సేస్, లొరెయిన్ 4) ఊర్టెన్ బర్గ్, హెస్సె - డార్మ్ - స్టాట్

**155.** 'స్వేచ్ఛా సహకారాలు ఉన్న స్వేచ్ఛావర్తనులైన ప్రజలు, ఏ జాతి ఏ సమూహం మరొకరిని దోపిడీ చేయకుండా ఉన్న ప్రపంచాన్ని భారతదేశం కోరుకుంటుంది' అని అన్నవారు ఎవరు?

1) అటల్ బీహారి వాజ్‌పాయ్ 2) సర్దార్ వల్లభాయ్ పటేల్ 3) ఇందిరా గాంధీ 4) జవహర్‌లాల్ నెహ్రూ

**156.** ఉత్తరార్ధ గోళంలోని భూస్వరూపాల ఉత్తర వాలులు ...............

1) తక్కువ ఉష్ణోగ్రతలను నమోదు చేస్తాయి 2) ఎక్కువ ఉష్ణోగ్రతలను నమోదు చేస్తాయి

3) ఉష్ణోగ్రతలో మార్పు ఉండదు 4) ఉష్ణోగ్రతలో తరచూ మార్పు సంభవిస్తుంది

**157.** సర్క్యూట్ బ్రేకర్లను ఉత్పత్తి చేసే భారీ పరిశ్రమ ...............

1) హిందూస్థాన్ మెషిన్ టూల్స్ లిమిటెడ్ 2) భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

3) ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా 4) భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెసల్స్

**158.** దామోదర్ లోయ ప్రాజెక్ట్ నుంచి జల విద్యుచ్ఛక్తి ఉపయోగించుకుంటున్న ఉక్కు కర్మాగారం

1) భిలాయ్ 2) బొకారో 3) రూర్కెలా 4) విశ్వేశ్వరయ్య

**159.** న్యాయ స్పృహ లేకపోవడానికి కారణం ...............

1) సామాన్య మానవుడికి న్యాయస్థానాలు అందుబాటులో లేకపోవడం

2) బ్రిటిషర్ల నుంచి సంక్రమించిన న్యాయవ్యవస్థను అనుసరించడం

3) అన్ని గ్రామాల్లో న్యాయస్థానాలు లేకపోవడం

4) ఆంగ్ల భాషలో ఉన్న చట్టాలు, పౌరులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడం

**160.** 'బైబిల్'ను ఆంగ్లంలోకి అనువాదం చేసినవారు ...............

1) బేకన్ 2) పెట్రార్క్ 3) హార్వే 4) జాన్‌విక్లిఫ్

## మెథడాలజీ

**161.** ఒక పాఠశాల విద్యార్థులు గ్రామస్థుల సహకారంతో ఎండాకాలంలో ఒక చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. విద్యార్థుల ఈ చర్య దేన్ని సూచిస్తుంది?

1) పాఠశాల పరపతి సంఘాల భాగస్వామ్యం 2) పాఠశాల సమాజ భాగస్వామ్యం

3) ప్రభుత్వ - స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం 4) విద్యార్థుల - ఉపాధ్యాయుల భాగస్వామ్యం

**162.** సాంఘిక శాస్త్ర విషయాన్ని మార్పు చేయడం దేనిపై ఆధారపడి ఉంటుంది?

1) ఉపాధ్యాయుడి సామర్థ్యం 2) ప్రభుత్వ ఆర్థికాభివృద్ధి

3) సామాజిక అవసరాలు 4) పాఠశాల అవసరాలు

**163.** ఉపాధ్యాయుల హ్యాండ్‌బుక్‌లు ...............

1) విద్యార్థులకు నియోజనాలను ఇవ్వడానికి ఉపయోగపడతాయి.

2) ఇతర సబ్జెక్టులకు సంబంధించిన విస్తృత జ్ఞానాన్ని అందిస్తాయి.

3) పాఠ్య పుస్తకాలకు బదులుగా ఉపయోగపడతాయి.

4) పాఠ్య పుస్తకంలో ఉన్న అంశాలకు సంబంధించిన విస్తృత జ్ఞానాన్ని అందిస్తాయి.

**164.** మ్యాపు తయారు చేయడానికి సంబంధించని అంశం

1) దూరం 2) గుర్తులు 3) దిశ 4) దిక్సూచి

**165.** విద్యార్థి వాస్తవ జీవిత సమస్యలను ఎదుర్కోవడానికి, తగిన సామర్థ్యాన్ని పెంపొందించే జీవితాన్ని సరిదిద్దుకోగల జ్ఞానాన్ని ఇవ్వడమే ఈ యూనిట్ ముఖ్య ఉద్దేశ్యం ...............

1) వనరుల యూనిట్ 2) బోధనా యూనిట్

3) అనుభవ ప్రాముఖ్య యూనిట్ 4) నిర్మాణాత్మక యూనిట్

**166.** 8 నుంచి 10 తరగతుల వరకు ఉన్న 'రవాణా విద్య' అనే అంశాన్ని ఏ ఉపగమం కింద అమర్చారు?

1) ఏకకేంద్ర ఉపగమం 2) సమైక్య ఉపగమం 3) కాలక్రమ ఉపగమం 4) సమ్మిశ్రణ ఉపగమం

**167.** 'టండ్రా ప్రాంతపు ఉనికి' అనే పాఠ్యాంశాన్ని బోధించడానికి ఏది సరైన బోధనా వ్యూహం?

1) ఉపన్యసించడం 2) అవుట్‌లైన్ పటంలో గుర్తింపజేయడం

3) సందర్శనం 4) రేడియో ద్వారా వినడం

**168.** కిందివాటిలో 'వినియోగ' లక్షణానికి సంబంధించిన స్పష్టీకరణ ...............

1) సేకరించిన సమాచారాన్ని నివేదికగా తయారుచేసి చక్కగా ప్రదర్శించడం

2) జరగబోయే ఫలితాలను చెప్పడం

3) పాఠశాలలో జరిగే వస్తు ప్రదర్శనశాలను శ్రద్ధగా నిర్వహించడం

4) దత్తాంశాలను వ్యాఖ్యానించడం

**169.** 'సాంఘిక అధ్యయనాలు – మానవుడు, అతడి సాంఘిక, భౌతిక పరిసరాలకు ఉన్న సంబంధాన్ని మానవ సంబంధాల గురించి తెలియజేస్తుంది. విద్య ఆశయం, సాంఘిక అధ్యయనాల ఆశయం ఒక్కటే, అది మానవులను ప్రజాస్వామ్య పౌరులుగా తీర్చిదిద్దడం' అని పేర్కొన్నదెవరు?

1) జె.ఎమ్. ఫారెస్టర్ 2) జాన్ లీ మైకేల్స్ 3) జేమ్స్ హేమింగ్స్ 4) ఎమ్.పి. ముఫట్

**170.** సాంఘిక శాస్త్ర అధ్యయనం 1952 కంటే ముందు భారతదేశంలోని పాఠశాలల్లో ఏ విధంగా ఉండేది?

1) ఒక ఐచ్ఛిక పాఠ్యవిషయం 2) ఒక నిర్బంధ పాఠ్య విషయం

3) చరిత్ర, భూగోళాలకే పరిమితం 4) ఆర్థిక, సమాజ శాస్త్రాలకే పరిమితం

**171.** 'నాగరికతా నిర్మాణంలో మానవజాతి ఐక్యత అవగాహన – ప్రాముఖ్యాన్ని గ్రహించడం' అనేది

1) అర్థశాస్త్ర ఆశయం 2) పౌరశాస్త్ర ఆశయం 3) చరిత్ర ఆశయం 4) భూగోళ శాస్త్ర ఆశయం

**172.** వివిధ దేశాల సరిహద్దులు, రాష్ట్రాలు, జిల్లాలు, ముఖ్య పట్టణాలు సూచించే పటం

1) రాజకీయ పటం 2) భౌతిక పటం 3) అవుట్‌లైన్ పటం 4) వాతావరణ పటం

**173.** తరగతి గది బోధనాంతరం సాధించగలిగేవి ...............

1) ఆశయాలు 2) గమ్యాలు 3) లక్ష్యాలు 4) ఉద్దేశ్యాలు

**174.** బ్లూప్రింట్ పరిధిలో లేని అంశం ...............

1) లక్ష్యాలు 2) విషయం 3) ప్రశ్నలు – రకాలు 4) మాపనం

**175.** ఏ బోర్డును ఉపయోగించినప్పుడు ప్రతి దినం విషయం తప్పక మార్చబడుతుంది?

1) బులెటిన్ బోర్డు 2) ఫ్లానెల్ బోర్డు 3) వార్తా ప్రదర్శన బోర్డు 4) జియో బోర్డు

**176.** కిందివాటిలో ఏ రకమైన విషయ అమరిక విధానంలో 'తెలిసిన దాని నుంచి తెలియని దానికి' అనే సూత్రం ఇమిడి ఉంది.

1) ఏకకేంద్ర పద్ధతి 2) అంశ పద్ధతి 3) కాల పరిజ్ఞాన పద్ధతి 4) సమస్యా పద్ధతి

**177.** అక్షాంశ, రేఖాంశ భావనలను అర్థవంతంగా బోధించడానికి ఉత్తమమైన బోధనోపకరణం

1) మ్యాపు 2) గ్లోబు

3) నల్లబల్లపై గ్లోబును గీయడం 4) నల్లబల్లపై మ్యాపును గీయడం

**178.** పదోతరగతి విద్యార్థులు మొదటి ప్రపంచ యుద్ధ కారణాలు, సంబంధిత సంఘటనలు, యుద్ధ ఫలితాలను గురించి నేర్చుకున్న తర్వాత ఆ వివరాలను ఉపాధ్యాయుడు ఒక ఛార్టు రూపంలో ప్రదర్శించమన్నాడు. ఆ చార్టు-

1) వంశవృక్ష చార్టు 2) టేబుల్ చార్టు 3) ఫ్లో చార్టు 4) సహసంబంధ చార్టు

**179.** 'సాంఘిక అధ్యయనం అంటే చారిత్రక, భౌగోళిక సాంఘిక విషయాల అంతర సంబంధాల అధ్యయనం' అని నిర్వచించినదెవరు?

1) జేమ్స్ హేమ్మింగ్స్ 2) వెస్లీ 3) జె.ఎమ్. ఫారెస్టర్ 4) ఎమ్.పి. ముఫట్

**180.** 'గ్రామ పంచాయతీ, పురపాలక సంఘాల విధుల్లో పోలికలు, బేధాలను తెలపండి' అనే ప్రశ్న ఏ లక్ష్యానికి చెందింది?

1) వినియోగం 2) జ్ఞానం 3) వైఖరి 4) అవగాహన

**181.** 'సింపోజియం వ్యాఖ్యానాల సముదాయంగా ఉంటుంది. ఇది మౌఖికంగా లేదా లిఖితంగా ఉండొచ్చు. విభిన్న భావాలు, దృక్పథాలను అందిస్తుంది' అని పేర్కొన్నవారు?

1) రెమాంట్ 2) వెస్లీ 3) స్ట్రక్ 4) రాన్‌స్కీ

**182.** 'జట్టు బోధన భావన' ఏ దేశంలో ఆవిర్భవించింది?

1) రష్యా 2) అమెరికా 3. ఇంగ్లండ్ 4) ఇండియా

**183.** 'కేంద్ర ప్రభుత్వ అధికారాలు' అనే పాఠ్యాంశాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు అధికార భాషలకు సంబంధించిన 100వ రాజ్యాంగ సవరణ ఉత్తర్వు నిజ ప్రతిని వినియోగించాడు. ఆ ఉత్తర్వు ఏ మూలాధారానికి చెందింది?

1) ప్రాథమిక ఆధారం 2) గౌణ ఆధారం 3) ఆది చారిత్రక ఆధారం 4) పూర్వ చారిత్రక ఆధారం

**184.** ఉత్తమమైన ప్రణాళిక, సరైన బోధనా పద్ధతులు, సరైన ఉపాధ్యాయుల వల్ల విషయాలు సజీవంగా ఉంటాయని తెలిపిన కమిషన్?

1) భారతీయ విద్యాకమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్

3) ఆదిశేషయ్య కమిటీ 4) ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ

**185.** 'మూర్తం నుంచి అమూర్తానికి' అనేది ఒక ...............

1) బోధనా క్షేత్రం 2) బోధనా ప్రవర్తన 3) బోధనోపకరణం 4) బోధనా సూత్రం

**186.** కిందివాటిలో సామాజిక సర్వేకు బాగా తగిన అంశం ...............

1) గ్రామస్థుల్లోని మూఢనమ్మకాలను తెలుసుకోవడం

2) పాఠశాల స్థితిగతులను తెలుసుకోవడం

3) బహుళార్థ సాధక ప్రాజెక్టుల ప్రయోజనాలను తెలుసుకోవడం

4) విద్యార్థులు సాధించిన ప్రగతిని తెలుసుకోవడం

**187.** విద్యా ప్రణాళికలో విషయాన్ని బట్టి మారనిది ...............

1) ఆశయం 2) లక్ష్యం 3) బోధనా పద్ధతి 4) స్పష్టీకరణలు

**188.** విద్యా ప్రణాళికలో భారం వల్ల విద్యార్థుల అభ్యసనలో ఆనందం క్షీణించిందని పేర్కొన్న నివేదిక

1) రామమూర్తి కమిటీ నివేదిక
2) ప్రొఫెసర్ రామకృష్ణారావు కమిటీ నివేదిక
3) రాష్ట్ర సలహా సంఘం నివేదిక
4) జాతీయ సలహా సంఘం నివేదిక

**189.** సాంఘికశాస్త్ర బోధకుడు 8వ తరగతి విద్యార్థులకు 'దర్శనీయ స్థలాలు' అనే పాఠాన్ని వీడియో ద్వారా తరగతిలో బోధించాడు. అతడు ప్రదర్శించిన వీడియో కిందివాటిలో ఏ రకానికి చెందింది?

1) ప్రక్షేపక సాధనం కానిది
2) ప్రక్షేపక సాధనం
3) త్రిపార్శ్వ సాధనం
4) ద్విపార్శ్వ సాధనం

**190.** 9వ తరగతి విద్యార్థులకు 'కుటుంబ బడ్జెట్' అనే పాఠాన్ని అవగాహన చేయించడానికి అనువైన పద్ధతి?

1) ప్రాజెక్ట్ పద్ధతి
2) ఉపన్యాస పద్ధతి
3) ప్రదర్శనా పద్ధతి
4) బృంద బోధన

**191.** 'మీకిచ్చిన ఆంధ్రప్రదేశ్ పటంలో థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాలను గుర్తించండి' అనేది ఏ లక్ష్యసాధనకు ఉద్దేశించింది?

1) వైఖరి
2) జ్ఞానం
3) వినియోగం
4) నైపుణ్యం

**192.** 'ప్రతి పౌరుడు నిర్వహించే ప్రాథమిక విధులను విద్యార్థి వివరించగలుగుతాడు' అనేది ఏ లక్ష్యం స్పష్టీకరణ?

1) జ్ఞానం
2) వినియోగం
3) అవగాహన
4) నైపుణ్యం

**193.** ప్రాజెక్టులను సమస్యా రకం, తర్ఫీదు రకం, వినియోగదారుడి రకం, ఉత్పత్తిదారుడి రకాలుగా సూచించిన మహాశయుడు?

1) బిల్లార్డ్
2) కిల్‌పాట్రిక్
3) స్టీవెన్‌సన్
4) జాన్‌డ్యూయి

**194.** విద్యావిధానం విద్యా లక్ష్యాలవైపు పయనిస్తున్నప్పుడు ఆ మార్గంలో ఆచరణ ద్వారా సాధించగలిగే స్థాయిని సూచించే బిందువు-

1) సామర్థ్యం
2) కనీస అభ్యసన స్థాయి
3) లక్ష్యం
4) ఉద్దేశ్యం

**195.** బోధనలో ఏ పద్ధతిని అనుసరించడం ద్వారా సిద్ధాంతాలు/సూత్రాలు రూపొందించడానికి అనువుగా ఉంటుంది?

1) కథన పద్ధతి
2) సమస్యా పద్ధతి
3) యూనిట్ పద్ధతి
4) సామూహిక పఠనా పద్ధతి

**196.** అన్ని బోధనా పద్ధతుల్లో వేటిని ఉపయోగించడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చు?

1) మూలాధారాలు
2) వార్షిక పథకాలు
3) చర్చలు
4) పాఠ్యపుస్తకాలు

**197.** సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు నిర్వహించాల్సిన కృత్యాలు ...............

1) పాఠ్య ప్రణాళికా కృత్యాలు మాత్రమే
2) సహ పాఠ్య ప్రణాళికా కృత్యాలు మాత్రమే
3) సమాజ వికాస కృత్యాలు మాత్రమే
4) పాఠ్య ప్రణాళికా, సహపాఠ్య ప్రణాళికా కృత్యాలు మాత్రమే

**198.** సాంఘిక అధ్యయనాన్ని సమైక్య విధానంలో పాఠశాలల్లో ప్రవేశపెట్టడానికి కారణం ...............

1) వ్యవహారిక సత్తాతత్వం
2) ఆదర్శ తత్వం
3) మిశ్రమ తత్వం
4) వాస్తవిక తత్వం

**199.** 'సౌర కుటుంబం' అనే పాఠాన్ని 8వ తరగతి విద్యార్థి అభ్యసించిన తర్వాత ఒక రోజు స్నేహితులతో కలిసి 'నక్షత్రశాల'ను దర్శించి వచ్చాడు. దీన్నిబట్టి అతడిలో ఏ లక్ష్యం సాధించబడిందని చెప్పవచ్చు

1) వైఖరి
2) అభిరుచి
3) నైపుణ్యం
4) ప్రశంస

**200.** జె.ఎమ్. ఫారెస్టర్ ప్రకారం సాంఘిక అధ్యయనం ముఖ్య ఉద్దేశ్యం కానిది?

1. విమర్శనాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించడం
2. ప్రపంచం గురించి అవగాహనను కలగజేయడం
3. సామాజిక సంక్షేమం కంటే వ్యక్తి క్షేమానికి ప్రథమ స్థానం ఇవ్వడం
4. ఒకదేశంపై ఇంకొక దేశం ఆధారపడే తత్వాన్ని తెలియజేయడం

**జవాబులు**

**1-2; 2-1; 3-3; 4-3; 5-1; 6-?; 7-3; 8.?; 9-2; 10-3; 11-1; 12-4; 13-3; 14-4; 15-3; 16-4; 17-1; 18-3; 19-2; 20-1; 21-3; 22-2; 23-1; 24-1; 25-2; 26-1; 27-1; 28-1; 29-2; 30-1; 31-2; 32-3; 33.2 34-4; 35-1; 36-3; 37-2; 38-1; 39-1. 40-1. (41−80 educational psychology bits)**

**81-1; 82-1; 83-3; 84-4; 85-2; 86-1; 87-4; 88-4; 89-3; 90-2; 91-4; 92-3; 93-3; 94-4; 95-2; 96-2; 97-2; 98-4; 99-1; 100-2; 101-1; 102-4; 103-3; 104-1; 105-2; 106-3; 107-3; 108-1; 109-3 110-4; 111-4; 112-1; 113-1; 114-2; 115-3; 116-2; 117-4; 118-3; 119-1; 120-4; 121-3; 122-1; 123-3; 124-3; 125-1; 126-3; 127-3; 128-4; 129-1; 130-2; 131-3; 132-3; 133-4; 134-1; 135-1; 136-2; 137-4; 138-3; 139-4; 140-2; 141-2; 142-1; 143-4; 144-2; 145-1; 146-4; 147-1; 148-3; 149-4; 150-2; 151-3; 152-4; 153-2; 154-3; 155-4; 156-1; 157-2; 158-2; 159-4;160-4; 161-2; 162-3; 163-4; 164-4; 165-4; 166-1; 167-2; 168-2; 169-2; 170-3; 171-3; 172-1; 173-3; 174-4; 175-3; 176-1; 177-2; 178-2; 179-1 180-4; 181-3; 182-2; 183-1; 184-2; 185-4; 186-1; 187-1; 188-4; 189-2; 190-1; 191-4; 192-3; 193-2; 194-3; 195-2; 196-3; 197-4; 198-1; 199-2; 200-3.**

www.eenadupratibha.net
www.eenadupratibha.net